

దర్శకత్వం: నందమూరి రమేష్ నిర్మాత: పి. నారాయణరావు

తనపై సాక్ష్యంచెప్పి శిక్ష విధించారన్న క్రోధంతో జమీందార్ జగన్నాథం అనుచరులు ఒక స్కూలు టీచర్ని చంపడానికి వచ్చారు. హీరో రాజా వాళ్ళని చిత్తుగా తన్ని, కోటినాగులు ఆచూకీ అడిగాడు, ఆ సందర్భంలో స్కూలుమాస్టరు కోటినాగుల్ని ఎపుడో చూశానని, ఇపు డెక్కడున్నాడో తెలియదని చెప్పాడు. ఎక్కడున్నాసరే వాడ్ని పట్టి తన పగతీర్చుకోవడమే తన జీవిత లక్ష్యమని చెప్పాడు రాజా.

రేఖను అవమానించబోయిన మైనర్‌బాబుకు బుద్ధిచెప్పి రేఖతో పరిచయం ఏర్పరచుకున్నాడు రాజా పరిచయం ప్రేమగామారి పెళ్ళికి దారి తీసింది. కాని, రాజా హిందువుకాదని, రాజా తల్లి ముస్లిం అని రేఖతండ్రి భీమయ్యవద్ద అడ్డుపుల్ల వేశాడు. ఈ కారణంగా భీమయ్యతో బేధాభిప్రాయాలు వచ్చిన రాజా, రేఖను మర్చిపోవలసిందిగా చెప్పి కోపంగా వెళ్ళిపోయాడు. రేఖ రాజా తల్లి ఫాతిమాను ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా వేడుకొంది. రేఖను ఊరడించిన ఫాతిమా భీమయ్యవద్దకువెళ్ళి పాతికేళ్ళనాడు కోటినాగుల అత్యాచారాలకు బలిఅయిన తన జీవితగాథను వివరించి రాజా హిందువులబిడ్డ అని ఋజువుచేసింది. కోటినాగులు అక్రమాలకు గురైన తాగుబోతు దోసుదాసు సహాయంతో రాజా అతని తన అన్వేషణ సాగిస్తున్నాడు

గజదొంగ ఉస్తాద్ వజ్రాలు దొంగిలించి పారిపోతుండగా అతనివద్ద వజ్రాలు కొట్టేయడానికి కోటినాగులు తనగూండాలని పంపిస్తాడు. ఆగూండాలని తన్ని తరిమేయడంలో సాయపడ్డ టీకొట్టు శాంతితో ప్రేమాయణం సాగిస్తాడు ఉస్తాద్. కోటినాగులు అనుచరుడు రంగా రాజాను చంపబోతుంటే దోసుదాసు అడ్డుపడి రాజాను ప్రమాదంనుంచి తప్పిస్తాడు. తనను తరుముకొస్తున్న రాజాను కోటినాగులు రహస్యస్థావరం చెంతకు తీసుకెళ్ళి కరెంటుబోన్‌లో బంధిస్తాడు రంగా. కోటినాగులు ఆచూకీ

తెల్సుకున్న రషీద్ అతనితో వజ్రాలబేరంలో పేచీపడి అతనిచే బంధింపబడతాడు. దోసుదాసు తన ప్రాణాలను ఆహుతిచేసి రాజాను కరెంటుబోనునుంచి తప్పిస్తాడు. రంగా సలహాపై ఫాతిమాని బంధించి రహస్య స్థావరానికి తెస్తాడు జమీందార్ జగన్నాథం. మహంకాళి జాతరలో అమ్మవారి విగ్రహానికి అలంకరింపబడ్డ వజ్రాలహారాన్ని దొంగిలించాలన్న జమీందార్ జగన్నాథం ముఠా గుండాల ప్రయత్నాలను భగ్నపరుస్తాడు రాజా. రాజాను చంపడానికి ప్రయత్నించే కోటినాగులు యత్నానికి అడ్డపడ్తాడు మాస్టారు. తన భార్యాబిడ్డల అజ చెప్పలేదన్న ఉక్రోషంతో మాస్టార్ని చంపి, రేఖని బలవంతంగా ఎత్తుకుపోతాడు జమీందార్. శాంతి రుక్మిణీలను కంటికి రెప్పలా కాపాడతానన్న రాజా ప్రమాణానికి తృప్తిగా కన్నుమూస్తాడు మాస్టారు. శాంతి, రుక్మిణీలను ఎత్తుకుపోతున్న రంగాని అడ్డుకొన్న రాజా, కోటినాగుల్ని స్వయంగావచ్చి వాళ్ళని తీసికెళ్ళమని హెచ్చరిస్తాడు. శాంతి, రాజా హస్తగతమయిందని తెలిసిన రషీద్ రాజాతో పోటీపడ్తాడు.

రషీద్ రాజాల భీకరపోరాటం ఏమైంది!

రషీద్ శాంతిని ఎలా దక్కించుకున్నాడు ?

రాజా, తల్లి ఫాతిమాను, రేఖను ఎలా కాపాడాడు ?

ఫాతిమా తన స్వంతబిడ్డను ఏ విధంగా కలుసుకుంది ?

రాజా కోటినాగులపై ఎలా పగతీర్చుకున్నాడు ?

చివరికేమయింది ?

వెండితెరపై చూడండి

పాటలు

పాట 1 రచన ; సి. నారాయణరెడ్డి

పాడినవారు ; యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల

ఆమె ; ఏం దెబ్బ తీశావు
ఏం ఎత్తు వేశావు
ఏం మాయ చేశావబ్బీ – నీ
కండల బిగువూ చూస్తుంటే కలకేస్తున్నది– ఉలకేస్తున్నది.

అతను; ఏం బాగా అన్నావు
ఏం ముద్దుగున్నావు
ఏం దూకుతున్నావమ్మీ – నీ
ఒంపులు ఒనపులు చూస్తావుంటే ఉసిగా వున్నది మతిపోతున్నది.

అతను; ఉరికేటి ఓ కొండ వాగు
ఒక కొంతసేపైన ఆగు
ఆ వూపు తగ్గించుకొంటే
నీ ఒంటికే బాగుబాగు

ఆమె ; నాదేమో నునుపైన సొగసు – నీదేమొ కరుకున్న వయసు
నీతోటి సరితూగుతుంటే – నీరౌను నా బేలమనసు– ॥ఏంబాగా॥

ఆమె : నీకుంది వయసైన పొగరు – లేరెవరు నీకింక ఎదురు
నిను తలచుకుంటేనే చాలు – గుండెల్లో ఒక తీపి అదురు

అతను; వదలోను నా వెంట వెంట– ఉడికించకు ఓరకంట
మరి అంతగా కోరుకుంటే వరమును నేనిచ్చుకుంటా– ॥ఏందెబ్బ॥

పాట 2 రచన ; సి. నారాయణరెడ్డి

పాడినవారు; యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల

అతను; అహా అహా అంతాచూశాను – ఏహే ఏహే ఎంతో చూశాను
బారెడు బారెడు కళ్ళలోన – బారెడు బారెడు కోరికలెన్నో ॥ఆహా॥
మున్నా మున్ననిదానా, వన్నె నడకలదానా
నీ సొగసే చూడాలి – ఈ చుక్కల చీరలోన
ముద్దూ ముద్దుగ చీర కడతా – ముచ్చటగా కుచ్చెళ్ళు పెడతా –

ఆమె ; ఆహా ఆహా అంతా చూశాను- ఏహే ఏహే ఎంతో చూశాను
మెత్తా మెత్తని మాటలతోనే మత్తెక్కించే ఎత్తులెన్నో ॥ఆహా॥
విసురున్న వేటకాడా – అసలైన ఆటకాడా

రోజు రోజు పెరుగుతుంది — నీ జోరు సోకుమాడ
నువ్వనుకున్నది చెవిలో చెప్పు — ఇవ్వకపోతే నా మీదొట్టు

పాట 3 రచన ; డా. సి. నారా

పాడినవారు ; ఎస్. పి. బాలసుబ్రహ

పల్లవి ; చేసుకున్న వాళ్ళకు చేసుకున్నంత మహాదేవా కాదంటావా
కొవ్వుముదిరినోళ్ళ కొమ్ములిరగ్గొడతాను గురుదేవా బొసం
అరె బచ్చా అరెకచ్చా అరెలుచ్చా అరె తుచ్చా—

చరణం; తేలును చంపాలంటే చెప్పే చాలు
పామును చంపాలంటే కర్రే చాలు
నిలువెల్ల విషమున్న మీలాంటి నీచులను
మనుషుల్లా కనిపించే మీలాంటి బూచులను
కొట్టాలంటే చాలు చిట్టి చిటికెనవేలు

చరణం 2 అసలైన పెళ్ళికొడుకు వచ్చాడురా
అడుగులకు మడుగులొత్తి సేవ చెయ్యరా
ఊదరా బాకాలు కొట్టరా బాజాలు
పట్టరా హారతులు— వెయ్యరా తంత్రాలు—మాంగాల్య తం
జరిగింది కల్యాణం ముందుంది వైభోగం చేసుకున్న—

పాట 4 రచన ; వేటూరి సుందరరా

పాడినవారు ; :

ఏతల్లి కన్నదిరో నీటుగాడా
ఏ పిల్లకున్నదిరో నీతో జోడా
నువ్వు మీటుతుంటే మిణుక్కుమంది
నువ్వు చూస్తూవుంటే చురుక్కుమంది
ఒంటి గుండె ఒంటిగుంట కొడుతుందయ్యో
అంటుకుంటె కొంపలంటుకుంటయ్ రయ్యో
నా యీడు చూశా నీతోడు చూశా
మల్లెపూల మంచమేసి ఎన్నెలంతా పక్కేశా
చాలా అహచాలా—చాలదంటే చాలా చాలా వుందిరోయ్
నీ ఫోజు చూస్తే మోజు నాలో రాజుకున్నాది—
నువ్వు సైగ చేస్తే సన్నజాజి విచ్చుకున్నాది—
నీ వేడి చూశా నా నాడీ చూశా
అందమంతా పందిరేసి అందినంతా ఇచ్చేస్తా

పాట 5 రచన : వేటూరి సుందరరామమూర్తి

పాడినవారు ; పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

ఆమె ; ఒకటా రెండా, మూడా ఓరి దేవుడో
నా వల్ల కాదు కాదురో ఓరి నాయనో
కళ్ళు తిరిగిపోతున్నాయ్ కాళ్ళు ఒణికిపోతున్నాయ్
తియ్యలేను గుంజీలు తిప్పలు పెట్టకురో....
అతను: ఒకటీ రెండూ మూడూ ఉయ్ గుంజీలు
వల్లకాదు కాదంటే వెల్లనిస్తానా
కళ్ళు తిరిగిపోతున్నా - కాళ్ళు వణికిపోతున్నా
తియ్యాలి గుంజీలు తిమ్మిరి అణిగేదాకా-
అతను; మబ్బులేని మెరుపల్లె ఎవ్వడు రమ్మన్నాడు
మల్లెపూల జల్లులో తడిపేసి పొమ్మన్నాడు
అందుకే వేస్తున్నా అందమైన శిక్ష..
తీర్చుకుంటున్నా తియ్య తియ్యగా కక్ష- ||ఏమిటి పరీక్ష||
ఆమె : చలిగాలి వడదెబ్బ ఎవ్వడు తియ్యమన్నాడు
సూది మొనవంటి చూపుల్తో చురకేసి పొమ్మన్నాడు
వయసొచ్చి చేసింది వలపన్న నేరం
కౌగిట్లో ఖైదు చేసెయ్ నను జీవితాంతం ||ఒకటా రెండా||

పాట 6 రచన : డా|| సి. నారాయణరెడ్డి

పాడినవారు : ఎస్. జానకి, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

ఆమె : క్షణం క్షణం నిరీక్షణం
అల్లికలోనే పల్లవిపాడే నా యవ్వనం
ఏ కిరణం సోకినా
ఏ పవనం తాకినా
ఏ మేఘం సాగినా
ఏ రాగం మ్రోగినా
నిన్నే తలచీ నిన్నే మరచీ నీకై వేచాను.
క్షణం క్షణం నిరీక్షణం _ నీ
పల్లవితో సల్లగ విరిసే నా జీవనం
నీ రూపే దీపమై _
నీ చూపే ధూపమై ..

నీ పిలుపే వేణువై –
నీ వలపై ధ్యానమై –
వేకువలోన వెన్నెలలోన నీకై ని

క్షణం క్షణం నిరీక్షణం – నీ
అలికలోనే పల్లవి పాడే నా యవ్వనం
నీ పల్లవితోనే చల్లగ విరిసే నా జీవనం
క్షణం క్షణం నిరీక్షణం.

పాట 7 రచన : సి. నారా

పాడినవారు యస్. పి. బాలసుబ్రహ
పి. సుశీల అండ్

అతను : మారింది మారింది కాలం
మారింది మారింది లోకం
ఎక్కడ మారిందమ్మా ఇంకా దిగజారిందమ్మా –
ఇక ఏమని చెప్పేదమ్మా –
దండాలమ్మా దండాలు
జేజేలమ్మా జేజేలు

చరణం: మనిషి మనిషి దగా చేసే
మామూలు రోజులు కావమ్మా
ధనికులు పేదల అణిచేసే
మునుపటి రోజులు కావమ్మా
దేవుడి నగలను నిలువున దోచే
నాగన్నలున్నారమ్మా – నా మాట నిజమేనమ్మా
కాదంటే అప్పన్నసడగాలమ్మా
సింహాద్రి అప్పన్నసడగాలమ్మా

చరణం 2 : నిరుపేదల పూరిళ్ళకూ – నిప్పంటించని రోజుందా
నలుగురిలో నడివీధిలో తలలు నరికితే దిక్కుందా
ఆ రామరాజ్యం – ఆ సామ్యవాదం
ప్రభవెలిగి పోతుందమ్మా – బ్రతుకంటే మాదేనమ్మా
ఈ శుభవార్త గాంధీకి చెప్పాలమ్మా
ఆ పైనున్న గాంధీకి చెప్పాలమ్మా

తారాగణం

యన్. టి. రామారావు, రజనీకాంత్, సుమ్మడి, ప్రభాకరరెడ్డి,

అల్లు రామలింగయ్య, పంకాయలు, సారథి, సాక్షిరంగారావు,

నవకాంత్ మరియు సత్యనారాయణ

రాధా సలూజ సుభాషిణి, అంజలీదేవి, అన్నపూర్ణ

కథ : ఆర్. కె. ధర్మరాజు

మాటలు : విద్వాన్ కణ్వశ్రీ అండ్ డి. ప్రభాకర్

స్క్రీన్ ప్లే : పి. గంగాధరరావు

పాటలు : డా॥ సి. నారాయణరెడ్డి అండ్ వేటూరి సుందరరామమూర్తి

ప్లేబాక్ : పి. సుశీల. యస్. జానకి, యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

కళ : కుదరవల్లి నాగేశ్వరరావు

సంగీతం : సత్యం

కెమేరామేన్ : యస్. యస్. లాల్

కూర్పు : యస్. పి. యస్. వీరప్ప

నృత్యం : సలీమ్

ప్రొడక్షన్ కంట్రోలర్స్ : డి. కోటేశ్వరరావు, & పి. హరిప్రసాదరావు

స్టుడియోస్ : అన్నపూర్ణ స్టుడియోస్, భాగ్యనగర్ స్టుడియోస్, హైదరాబాద్

లేబొరేటరీ : ప్రసాద్ కలర్ లేబొరేటరీ (మద్రాసు)

అడ్వర్టైజర్స్ : శ్రీ పబ్లిసిటీస్, విజయవాడ

పోష్టర్స్ ప్రింటింగ్ : నేషనల్ లితో ప్రింటర్స్, విజయవాడ

పబ్లిసిటీ : శంకర్ ఆర్ట్స్

విడుదల :

ఆంధ్ర : లక్ష్మీ చిత్ర

సీడెడ్ : ద్వారకా ఫిలింస్ నైజాం : రాజశ్రీ పిక్చర్స్

చిత్తూరు : భారతీ ఫిలింస్ మైసూరు : అజంతా మూవీస్

శ్రీ పద్మనాభ, విజయవాడ - 3